రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కార్యదర్శి శివకుమార్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ : డిపిఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30,ప్రభాతవార్త**

జిల్లా పరిధిలోని కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి బి.శివకుమార్‌ను విధుల నుంచి తొలగింపునకు మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తూ అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయటంలో విఫలమైనందున విధుల నుంచి తొలగించుటకు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వారికి ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి బి.శివకుమార్‌ను విధుల నుంచి టర్మినేట్ చేయుటకు సంబంధిత అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ వారికి ఆదేశాలు ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని డిపిఓ రమణమూర్తి పేర్కొన్నారు.

## ఆసరా పథకం దేశానికే ఆదర్శం : మంత్రి మల్లారెడ్డి


పీర్జాదిగూడలో ఆసరా పింఛన్ల కార్డులను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

**మేడిపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

దేశంలో మరెక్కడాలేని విధంగా ఆసరా పింఛన్‌లను అందజేస్తు_న్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కె దక్కిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పీర్జాదిగూడ నగరంలోని ఎంకెబిఆర్ ఫంక్షన్‌హాలులో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మం త్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఆసరా పింఛన్‌లకు తోడుగా మరో 10లక్షల మందికి ఆసరా పింఛన్‌లను అందజేస్తున్నామని తెలిపారు. ఆసరా పింఛన్ ధరఖాస్తు వయస్సు 65 ఏండ్ల నుంచి 57 ఏడ్లకు తగ్గించి పింఛన్‌లను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..ఆసరా పింఛన్‌లను అందజేస్తూ కెసిఆర్ పెద్దన్నగా మెప్పుపొందాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ డాక్టర్ పి. రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు కె. సుభాష్‌నాయక్, దొంతిరి హరిశంకర్‌రెడ్డి, భీంరెడ్డి నవీన్‌రెడ్డి, అమర్‌సింగ్, యెంపల్ల అనంతరెడ్డి, పిట్టల మల్లేష్, మద్ది యుగందర్‌రెడ్డి, బచ్చ రాజు, మహేష్, తూంకుంట్ల ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణగౌడ్, మాద్దుల చంద్రకళ చంద్రారెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, కుర్ర శాలిని, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, రాందాస్‌గౌడ్, నాయకులు బండారి రవీందర్, పప్పుల అంజిరెడ్డి, దేవేందర్‌గౌడ్, కొత్త రవిగౌడ్, బొడిగె కృష్ణగౌడ్, సత్యనారాయణ, పెంటయ్యగౌడ్, ఆసరా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రికి ఎమ్మార్పీఎస్ వినతి

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:** ఎస్సి వర్గీకరణ బిల్లును వెంటనే ఆమోదించేలా కృషి చేయాలని కోరుతూ ఆమనగల్లు మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు కేంద్ర సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగపురం కిషన్‌రెడ్డిని వినతిపత్రంలో కోరారు. మంగళవారం ఆమనగల్లు మండలంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లేపోగు మల్లేశ్ బృందం కలుసుకుని వినతిపత్రం అందజేశారు. 28ఏళ్ళుగా మాదిగలు ఆత్మగౌరవ నినాదంతో ఎస్సి ఏబిసిడి వర్గీకరణ బిల్లును డిమాండ్ చేస్తుందని, ప్రభుత్వాలు ఆమోదంపై హామిలు ఇస్తూ తాత్సర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని వారు కోరారు. బిజెపి సభలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎం ఆర్‌పిఎస్ నాయకులపై దాడి చేయడం సమంజసంకాదన్నారు. కార్యక్రమంలో కిరణ్, రాజు ఉన్నారు.


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లేపోగు మల్లేశ్

# నేటి నుంచి వినాయక ఉత్సవాలు షురూ...

**-నిమజ్జనం కోసం ముందస్తు ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం**
**-నేడు వినాయక చవితి విగ్రహాల ఏర్పాటు..ప్రత్యేక పూజలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30, ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బుధవారం నుంచి వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. వినాయక ఉత్సవాలు పది రోజుల పాటు జరుగనున్నాయి. పదవ రోజున వినాయకుల నిమజ్జన కార్యక్రమం జరుగనుంది. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీలలో గల సుమారు 17చెరువులను గుర్తించి వినాయకుల నిమజ్జన కార్యక్రమం కోసం ముందస్తుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెరువుల వద్ద అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడ పాల్గొని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. చెరువుల వద్ద ఇరిగేషన్ అధికారులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులను నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించటానికి బాధ్యతలు అప్పగించటం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ ఇటీవలనే గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమాలపై జిల్లాలో అధికారులతో, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకో


వినాయక ఉత్సవాలు విగ్రహం ఊరేగింపు దృశ్యం (ఫైల్‌ఫోటో)

వాలని సూచించటం జరిగింది. మండలాల్లో, మున్సిపాల్టీలలో ఇరిగేషన్ అధికారులతో పాటు తహసీల్దార్, పోలీసు ఇన్స్‌పెక్టర్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ల, విద్యుత్ అధికారులకు, ఆర్‌అండ్‌బి వారికి కూడ నిమజ్జన ఏర్పాట్ల బాధ్యతలను అప్పగించినట్లు, పలు శాఖల అధికారులు వినాయక ఉత్సవాలు ప్రశాంతంగ నిర్వహించటానికి ఏర్పాట్లను చేయిస్తున్నారు. వినాయకులను ఏర్పాటు చేసే నిర్వాహకులు వలంటీర్లు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించటం జరిగింది. ఎన్ని రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు, ఎన్ని రోజులకు నిమజ్జన కార్యక్రమంను చేపడుతారనే విషయం పోలీసులకు ఖచ్చితంగ సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పోలీసు అధికారులు స్పష్టం చేయటం జరుగుతుంది. అయితే డిజెలకు, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేయటం జరిగింది. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వినాయకుల ఉత్సవాలు, పూజలు నిర్వహించి నిమజ్జనం చేయటం జరుగుతుంది. అయితే వినాయకుల నిమజ్జనం కొందరు మూడు రోజులకు, ఐదు రోజులకు, ఏడు రోజులకు, తొమ్మిది రోజులకు వినాయక విగ్రహాలకు పూజలు చేసి లేపి నిమజ్జనంకు ఊరేగింపుగా చెరువు,కుంటలకు తరలించటం జరుగుతుంది. మిగిలినవి అన్ని కూడ పదవ రోజున వినాయకులను నిమజ్జనం పెద్ద ఎత్తున చేయటం జరుగుతుంది. అయితే ఎక్కువగా అధికార యంత్రాంగం కూడ అధికారులు సూచించిన రోజున చివరి రోజున భారీ సంఖ్యలో చెరువులకు వినాయకులను తీసుకరానున్నందున భారీ ఏర్పాట్లు చేయనున్నారు. వినాయక ఉత్సవాలు నిర్వాహణ, నిమజ్జనాల విషయాలపై, ప్రశాంతంగ జరుపుకోవటానికి వినాయక విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులతో,ప్రజాప్రతినిధులతో,యువకులు, నాయకులతో పోలీసు అధికారులు ఇప్పటికే అవగాహన స మావేశాలు నిర్వహించటం కూడ జరిగింది. ఈ సారి ముందస్తుగా కురిసిన భారీ వర్షాలతో చాలా చోట్ల చెరువు,కుంటలు నిండటం, మరి కొన్నింటిలో అధిక నీరు రావటం, చెరువు,కుంటల్లో నీరు అధి కంగా ఉండటం వినాయకుల నిమజ్జనానికి అనుకూలంగ ఉన్నాయి.


గత ఏడాది శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం జరిగిన దృశ్యం (ఫైల్‌ఫోటో)

## రైతులు, మత్స్య కార్మికులు, గొర్రెల కాపరులకు రుణాలు ఇవ్వాలి

**-బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ నిఖిల**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

రైతులకు పంట రుణాలు ఇవ్వడంతో పాటు మత్స్య కార్మికులకు, గొర్రెల కాపరులకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ నిఖిల బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2022 వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో, డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరం 1.14 లక్షల మంది రైతులకు రూ.1,457 కోట్ల రుణాలు అందించే లక్ష్యం కాగా, ఇపనపటి వరకు 75,360 మంది రైతులకు రూ664 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ కాల పరిమితి రుణాల లక్ష్యం వెయ్యి 6 కోట్లు ఉండగా, రూ.126 కోట్లు రుణాలను అందజేసినట్లు తెలిపారు. సూక్ష్మ, చిన్న, మద్యతరగతి పరిశ్రమలకు గాను వెయ్యి 16 కోట్లు లక్ష్యం ఉండగా, ఇపనపటి వరకు రూ.142 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీధి వ్యాపారులకు రెండవ విడతలో భాగంగా ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున జిల్లాలో 2460 మందికి రుణాలు అందించే లక్ష్యం ఉండగా, ఇప్పటి వరకు 1426 మందికి రూ.3 కోట్లు రుణాలు అందించడం జరిగిందన్నారు. వీధి వ్యాపరులకు క్యూఆర్ కోడ్ అందజేసి డిజిటల్ లావాదేవీలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 13,218 స్వయం సహాయక సంఘాలకు 442 కోట్ల లక్ష్యం ఉండగా, 2856 సంఘాలకు రూ.146 కోట్లు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎల్డీఎం రాంబాబు, ఆర్‌బీఐ ఎల్డీఓ తేజ్‌దీప్ బహరా, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీరామకృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ సయ్యద్ యూసఫ్ అలీ, డీఆర్‌డీఓ కృష్ణన్ తదితరులు ఉన్నారు. అనంతరం గత సంవత్సరం ఉత్తమ సేవలు అందించిన బ్యాంకర్తకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

# పేదలకు అండగా సిఎం కెసిఆర్

**-రాష్ట్రంలో నూతనంగా రూ.10లక్షల మందికి ఆసర**
**- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి**
**- తాండూరులో లబ్ధిదారులకు నూతన పెన్షన్ కార్డుల పంపిణీ**


లబ్ధిదారులకు పెన్షన్ కార్డుల పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి.

**తాండూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త: :**

దేశంలో ఎక్కాడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో మంగళవారం నూతన ఆసర పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ముఖ్య అతిథిగా హజరై లబ్దిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీవితంలో ఎన్నో త్యాగాలు, బాధలను అనుభవించి వృద్దులుగా తమ పిల్లలకు భారం కావొద్దని ఆలోచించే వారికి ఆసర పెన్షన్ ఎంతగానో ఉపయోగకరం అని అన్నారు. ఎంతో మంది వృద్దులు, వితంతువులు, వికలాంగులతో పాటు నేతన్నలకు, బోధకాల వ్యాధి ఉన్న వారికి, డయాలసిస్‌తో భాద పడేవారికి ఆసర అందిస్తూ ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి నిలుస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 57ఏళ్ళ పైబడిన వారికి రాష్ట్రంలో నూతనంగా సుమారు 10లక్షల మందికి పెన్షన్‌లు అందిస్తున్నారని, వికారాబాద్ జిల్లాలో సుమారు 25వేల మందికి, తాండూరులో 8వేల మందికి ఆసర అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 46లక్షల మందికి వివిద కేటగిరీల పెన్షన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ఎలాంటి మద్యవర్తుల ప్రమేయం లేకుండా అవినీతికి ఆస్కారం లేకుండా స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా పెన్షన్‌ల పంపిణీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌ల కోసం రూ. 12వేల కోట్లు ఖర్చు చేస్తుండగా .. బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కేవలం అందులో రూ.200కోట్లు మాత్రమే ఇస్తుందని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్‌గా గొప్పలు చెప్పుకునే బీజేపీ రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా రూ.2వేలు, 3వేల పెన్షన్ ఇస్తున్నారా అంటూ ఎద్దేవా చేశారు. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలలో రైతు బంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు భీమా వంటి పథకాలు అమలు చేస్తున్నారా తెలుసుకోవాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ ద్వార ఇంటింటికి నల్లా ఇచ్చి మహిళల నీటి కష్టాలు తీర్చిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అని అన్నారు. మిషన్ కాకాతీయతో చెరువుల పూడికతీసి చేపపిల్లఉ వదలడంతో అటు భూగర్భ జలాలు పెరిగి చెరువులు జల కళ సంతరించుకోగా.. ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. అందరి దీవెనలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉండాలని, తెలుగాణ రాష్ట్ర ప్రజలే సీఎంకు శ్రీరామ రక్ష అని అన్నారు. అదేవిదంగా తాండూరు నియోజకవర్గంలో పాలిషింగ్ యూనిట్లు, మార్కెట్ యార్డు, ఆటోనగర్ ఏర్పాటుకు సుమారు 100 ఎకరాల భూమి సాధించిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మంత్రి అభినందించారు. తాండూరు ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు వెన్నంటి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజనం బిల్లులు ఇప్పించండి సారూ..!

**కొందుర్గు, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :**

గత నాలుగు నెలల నుంచి మధ్యాహ్నా భోజనం బిల్లులు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వెంటనే బిల్లులు ఇప్పించాలని కోరుతూ మంగళవారం మండల రిసోర్స్ భవనంలో ఎంఈఓ కిష్టారెడ్డికి వంట కార్మికులు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలములో బిల్లులు వచ్చేలా చూడాలని వారు కోరాఉ. ఇలానే ఆలస్యం చేస్తే మండలంలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నాం భోజనానికి వంట చేయటం మానేసి ఆందోళన చేస్తామని వంట కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంట కార్మికులు ఆంజనేయులు, నర్సింలు, కిష్టయ్య, విజయలక్షీన, శైలేజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న వంట కార్మికులు

# కాలు జారిందో కాటికే !

**-పాలకులు,అధికారులు నిద్రమత్తు వీడండి**


మేకగడూలో పారిశుధ్యం లోపించిన వాటర్ ట్యాంకు


శిథిలావస్థకు చేరిన మేకగూడ గ్రామపంచాయతీ భవనం

**నందిగామ ఆగస్టు30,ప్రభాతవార్త :**

పేరు గొప్ప ఊరుదిబ్బగా మారింది.మేకగూడ గ్రామపంచాయతీ పరిస్థితి ఒకప్పుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా వెలుగోంది .ప్రశంసా పత్రాలను అందుకున్న మేకగూడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తిలోదకాలిచ్చి,ప్రజా సమస్యలను గాలికొదిలి అందినంత దండుకోవడమే పనిగా పెట్టుకున్నారనే ఆరోపణలు కోడై కూస్తున్నాయి. నందిగామ మండలం మేకగూడ గ్రామ పంచాయతీ శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని అయోమయ పరిస్థితి.పనుల కోసం గ్రామ పంచాయతీకి వచ్చే వారు అనుక్షణం భయంతో గడుపుతారు.ఈ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటేనే భయపడీ అధికారుల మాటలు విని ఓ భవనంలోకి మార్పిడి చెసుకున్నారు.గ్రామ పంచాయతీ పక్కనే నాట్కో ట్రస్ట్ ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేశారు. దానికి అనుకొని ఉన్న ట్యాంకు పచ్చగా పాకేరా పట్టి, అసహ్యాచుకునేలా పారిశుధ్యంలో పించిన ,మురుగు నీటితో ప్రమాదకరంగా మారినా అటు అధికారులు గాని,ఇటు సర్పంచ్ పాలకవర్గం గాని పట్టిం చుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతికితిలోదాకాలిచ్చి మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలమయ్యారు.గ్రామంలో కాలనీలో ఇండ్ల మధ్య ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో పాములు,విష పురుగులు ఇండ్లలోకి వస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆరోపణలు చెస్తున్నారు. గ్రామంలో ఓ కాలనీలో అండర్ డ్రైనేజీ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది.రాత్రి వేళలో ఈ రహదారిపై కాలినడకన వచ్చే వారికి ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోననే అయోమయ పరిస్థితి. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు నిద్రమత్తు వీడి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కాలనీలో అండర్ డ్రైనేజీ ధ్వంసమై ప్రమాదకరంగా మారిన దుస్థి

## ఎక్కెపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్టికల్చర్ అధికారులు



**మొయినాబాద్ ఆగస్టు 30, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో పాలీహ జ్‌ను పార్పాటు చేసుకోని వ్యవసాయం చేస్తున్న ఉద్యాన వనాన్ని, ఉద్యాన శాఖ డైరెక్టర్ ఎల్ వెంకట్ రమణారెడ్డి, వారి బృందం, మంగళవారం మండలంలోని ఎన్కెపిల్ల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతు కిరణ్ పాలిహజ్ నిర్మాణ విదానాన్ని, పాలిహజ్‌లో మొదటి నుండి వేసిన పంటలను, వాటి పెట్టుబడి, దిగుబడి, రైతుకు వచ్చిన లాభ నష్టాల గూర్చి అడిగి తెలుసుకోవడం జరిగింది, పాలిహజ్ పద్దతిని గూర్చి డైరెక్టర్‌ఆఫ్ హర్టికల్చర్ మాట్లాడుతూ తక్కువ కర్చుతో పాలిహజ్ గురించి క్లుప్తంగా అధ్యయనం చేయాలని సూచించారు, ఈ ఆధ్యయనం తరువాత లాభసాటిగా ఉన్నచో దినిని సెల్ప్ హెల్ప్ గ్రూప్స్ ద్వార 250 గజాలు వరకు సహయం అందజేస్తామన్నారు, పాలిహజ్ నిర్మించుకోని కూరగాయలను పండిచుకోవడం వలన సంవత్సరం పోడువునా ఏకాలంలోనైనా కూడ వారి గ్రామానికి కావాల్సిన కూరగాయలను పండించుకోవచ్చని వివరించారు, ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ వెంకట్‌రమణ రెడ్డి, శ్రీనిధి ఎమ్‌డి, జి.విద్యాసాగర్ రెడ్డి, శాస్త్రవేతలు ప్రో. మరియు ఆసోసియోషన్ అగ్రికల్చర్ కాలేజ్, డిప్యూటి డైరెక్టర్లు, రంగారెడ్డి జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి డా.సునందా రెడ్డి, అసిస్టేంట్ డైరెక్టర్లు, ఉద్యాన అధికారులు, రైతు కిరణ్ తధితరులు పాల్గోన్నారు.



పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## అర్హులందరికీ ఆసరా పెన్షన్లు : ఎమ్మెల్యే

**నిజాంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతిఒక్కరికీ రూ.2016 ఆసరా పెన్షన్ అందిస్తూ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శ్రీ రేణుక మాత కళ్యాణ శుభ వేదికలో మంగళవారం మండలానికి మంజూరైన 814 పెన్షన్లను ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మాటలు కోటలు దాటతాయని, చేతలు మాత్రం చేయి దాటవని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ గంగా ప్రసాద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర్‌సేనారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గేరుగంటి అనూష, తమ్మన్నగారి కృష్ణవేణి, లద్ధ ప్రితి, చంద్రవర్ధిని, నరసింహారెడ్డి, గేమ్‌సింగ్, అనిల్ కుమార్, అరుణ్ కుమార్, నర్సవ్వ, పంగ కవిత, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుడ్డలు కట్టుకుని విహెచ్‌పి నిరసన



నిరసన తెలుపుతున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

**రామాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న హిందూ వ్యతిరేకవిధానాలకు నిరసనగా రామాయంపేట బస్టాండ్ వద్ద కళ్లకు నల్లగుడ్డలతో విశ్వహిందూ పరిషత్ విభాగ్ సంఘటన మంత్రి పుట్టి మల్లేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంతమైన భాగ్యనగరాన్ని అల్లర్లతో అట్టుడికించే కుట్రసాగుతుందన్నారు. దీనిని భజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుందన్నారు. హిందువులే శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తున్నారని ముస్లింలను రెచ్చగొట్టిన సౌత్ జోన్ డిసిపిని వెంటనే సస్పెండ్ చేయాలని, గోషామాల్ ప్రాంతాన్ని తగలబెడతామన్న రషీద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్‌లను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రఖండ గోరక్ష ప్రముక్ సురేష్,పట్టణ మానిక్ శ్యామ్, నవీన్, రోహిత్, పనింద్ర, అవినాష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1వ తేదీన సంతకాల సేకరణ

### ముఖ్యమంత్రికి పోస్ట్ ద్వారా పంపించనున్న తపస్

**రామాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1వ తేదీన సిపిఎస్ విధానం అమల్లోకివచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నుండి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర శాఖ పిలుపు ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ 1వ తేదీన మీ జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తపస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మంత రావు, నవాత్ సురేష్‌లు తెలిపారు. ప్రతి పాఠశాల ఆవరణలో నల్ల బాడ్జీలు, ప్లాష్ కార్డుతో నిరసన వ్యక్తం చేయడం, మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి తాహసిల్దార్ కార్యాయంలో వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్‌లో సంతకాల సేకరణ చేసి ముఖ్యమంత్రికి పంపించడం, జిల్లాలోని కలెక్టరేట్‌లకు ర్యాలీగా వెళ్ళి వినతపత్రాలను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## మట్టి వినాయకుల తయారీలో...మంజీరా విద్యార్థులు



మట్టివినాయకులను తయారుచేసిన మంజీరా విద్యాలయం విద్యార్థులు

**రామాయంపేట/రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మంగళవారం మంజీరా విద్యాలయం విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వాసవి వినాయక చవితి విశిష్టతను విద్యార్థులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పుట్టి సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మీన, అనిల్, శ్రీనివాస్, శ్రీశైలంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

**కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో....**

వినాయక చవితిని పురస్కరించుకుని కోనాపూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలనే వాడాలని తామంతా కోరుతూ మట్టి విగ్రహాలను తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఐరేని రవీందర్‌గౌడ్, ఎస్‌బిఆర్ మహేశ్వరి, జి. నాగేశ్వర్‌రావు, విద్యార్థులు రోహిత్, వర్షిణి, అవంతిక, అశ్విత, అక్షయ, సృజన్‌గౌడ్, కీర్తన, మనోహర్, సంజయ్, శివవర్ధన్, సంజన తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిష్టకు ముస్తాబైన మండపాలు

**కొల్చారం, ఆగస్టు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాలను ప్రతిష్టించడానికి మండపాలను సిద్ధం చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, కలర్ కాగితాలతో మండపాలను ముస్తాబు చేశారు. మంగళవారం సాయంత్రం మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. తొమ్మిది రోజులు గణపయ్య ప్రత్యేక పూజలు అందుకోనున్నట్లు ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు.

## మండపాలకు ఉచితంగా విద్యుత్ సరాఫరా చేయండి

### ఏఈకి గణేశ్ ఉత్సవ కమిటీ వినతి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్ సరాఫరా చేయాలని పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రాన్న సమర్పించారు. కరెంటు అనుమతి, కరెంటు కటింగ్ లేకుండా చూడాలని విన్నవించారు. అలాగే ఊరేగింపు వెళ్లే దారిలో కరెంటు తీగలు విగ్రహాలకు తగలకుండా పైకి ఎత్తాలని, నిమజ్జనం అయ్యే వరకు విగ్రహాల వద్ద, ఊరేగింపు వద్ద విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ్ ఉత్సవకమిటీ సభ్యులు పుట్టి మల్లేశం, నవాత్ రాజేంద్రప్రసాద్, శీలం అవినాష్‌రెడ్డి, తాటిపల్లి రాంకీ, ఎల్లంగౌడ్‌తో పాటు ఆయా మండలపాల నిర్వాహకులు ఉన్నారు.



ఏఈకి వినతిపత్రం సమర్పిస్తున్న గణేశ్ ఉత్సవకమిటీ సభ్యులు

# ప్రజాసమస్యలు తీర్చాలని ఎంపిపి, నాయకుల పాదయాత్ర

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్– అంకుశాపూర్‌ల మధ్య ప్రమాదకరంగా తయారైన రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పాద యా త్ర నిర్వహించింది. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావుల ఆధ్వర్యంలో గతుకులమయంగా మారిన రోడ్డుపై కొద్దిసేపు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుంచి నాయకులు మండల పరిషత్ కార్యాలయం వరకు ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా పాదయాత్ర చేశారు. మండల కార్యాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు బైఠాయించి ధర్నా చేశారు. రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు అభివృద్ధికి 60 లక్షల రుపాయలు మంజూరు చేసినా ఏడు సార్లు టెండర్లు వేసినప్పటికి నిధులు లేక కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని, మోసపూరిత మాటలోత సర్కారు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. రోడ్డు అధ్వాన్నంగా మారడంతో గుంతల్లో పడి వాహనదారులు గాయాల పాలవుతున్నారని మంత్రి మల్లారెడ్డి సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై బిజెపి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం



ఘట్‌కేసర్ మండల కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు, హనుమాన్ తదితరులు

చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, జిల్లా దళితమోర్చ అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బేలె సురేశ్, బత్తుల కృష్ణగౌడ్, గుండ్ల అంజనేయులు, మాజీ ఉపసర్పంచులు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు అనిల్, బసవ రాజుగౌడ్, ప్రవీ ణ్‌రెడ్డి, మెదబోయిన రాజు, పిట్టల రాజు, గణేశ , అరుణ్, మహేశ్, పోచయ్య, సురేశ్ నాయక్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న తీగుల్ గ్రామస్తులు

## తీగుల్ గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని వినతి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** తీగుల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ గ్రామ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి నెల రోజులు పూర్తి చేసుకోవడంతో దీక్షా శిబిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యుడు, స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న తమ గ్రామాన్ని నూతన మండలంగా ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, మండల సాధన సమితి సభ్యులు, ఎంపిటిసి మంజుల మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అయిలయ్య, వార్డు సభ్యులు ఎల్లారెడ్డి, ఆంజనేయులు, రాజు, నర్సింహ్మారెడ్డి, వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, ఈశ్వర్, కనకయ్య, బిక్షపతి, అంజిరెడ్డి, సోమయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** సిపిఐ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున పార్టీ మహాసభలకు సంబందించిన వాల్ పోస్టర్‌ను అక్కన్నపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 4నుండి ఏడవ తేదీ వరకు హైదరబాద్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే మహా సభలకు అక్కన్నపేట మండలం నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన వైస్‌చైర్మెన్

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 30,ప్రభాతవార్త :** పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన ముడికె సంపత్ కుమారుడు కార్తీక్ హుస్నాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తిచేసి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ట్రిబుల్ ఐటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించి బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించగా విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి మంగళవారం విద్యార్థిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, వార్డు అధ్యక్షుడు కొమురయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**హుస్నాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని సౌకరాలు కల్పించాలని జై భీమ్ యూత్ ఇండియా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పారునంది అమరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన విద్యార్థులను పాఠశాలలో నెలకొన్న సమస్యలనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అయి మూడు నెలలు పూర్తవుతున్నా ఇప్పటి వరకు పాఠశాలకు పుస్తకాలు, స్కూల్ యూపిఫాం రాకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాం పంపిణ్ణి చేయడంతో పాటు పాఠశాలల్లో కావాల్సిన పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్ష ంలో జైభీమ్ యూత్ ఇండియా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

### అత్యుత్తమ ప్రదర్శనతో ఉనికిని చాటుకుంటోంది

నాగారం ఆగస్టు 30,ప్రభాతవార్త : 20 సంవత్సరాల పాటు బ్రహ్మాండంగా తన పయనం సాగించిన బ్రైడల్ ఏషియా తొలిసారిగా హైదరాబాద్‌లో అడుగు పెడుతోంది. భారతీయ వివాయ రంగంలో మొట్టమొదటి, చివరి పదమైన బ్రైడల్ ఏషియా దశాబ్దాలుగా తన అసాదారణ స్థాయిని నిలుపుకోగలిగింది. సాటిలేని క్యూరేటెడ్ ఆఫరింగ్‌లకు ఇది పర్యాయపదం. పెళ్లిబట్టలు, భారీ ఆభరణాలు, హాట్ యాక్సరీలు..అన్ని ఒకేచోట ఇక్కడ లభిస్తాయి. దివ్యగుర్వారా, ఆమె కుమారుడు ధువ్ గుర్వారాల డైనమిక్ నాయకత్వంలో ఈ పండగ సీజన్‌లో బ్రైడల్ ఏషియా పెళ్లి దుస్తులు, భారీ ఆభరణాలు, యాక్సరీల అత్యుత్తమ ప్రదర్శనతో హైదరాబాద్‌లో తన ఉనికిని చాటుకుంటోంది. బ్రైడల్ ఏషియాను హైదరాబాద్‌కు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉందని దివ్య చెప్పారు.

## 1న నూతన పెన్షన్ల పంపిణీ : ఎంపిడివో

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1 వ తేదీన సాయి కృష్ణ పంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు పెన్షన్ల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మార్టిన్ లూథర్ తెలిపారు. మండలం లోని 34 గ్రామ పంచాయతీలకు మంజూరైన నూతన పెన్షన్‌ల పంపిణీకి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి అధ్య క్షులు, జడ్‌పిటీసి సభ్యులు ఎంపిపి ఉపాధ్యక్షులు, ఎంపిటీసి సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అబ్దిదారులు సకాలంలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ మార్టిన్ లూథర్ కోరారు.

## చందపూర్ గ్రామంలో ఉచిత కంటి శిబిరం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధి చందాపూర్ గ్రామంలో భాగ్యనగరానికి చెందిన ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి పరిక్షలు నిర్వహించారు. సుమారు 100 మందికి పైగా గ్రామస్తులకు కంటి పరిక్షలు నిర్వహించి అవసరం అయిన మందులను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సర్పంచి పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి : సర్పంచ్

**వెల్దుర్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మట్టి గణపతులను స్థానిక సర్పంచి భాగ్యమ్మ, గ్రామ పంచాయితీ ఈవో బలరాంరెడ్డిల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలన్నారు. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా మట్టి గణపతులతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని, వినాయక చవితి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

## సిద్దిపేటలో అరుదైన బ్రెయిన్ అపరేషన్

**సిద్దిపేట అర్బన్, అగస్టు 30, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని లోహిత్ సాయి అసుపత్రిలో డాక్టర్ల బృందం 7గంటలపాటు శ్రమించి అరుదైన బ్రెయిన్ అపరేషన్ చేశారు. హై బీపీ పెరిగి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కోమాలోకి వెల్లిన రోగిని అత్యంత కఠినమైన అరుదైన బ్రెయిన్‌కు విజయవంతంగా వైద్యులు శాస్త్ర చికిత్స చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. హైదారాబాద్ బాలాజీ నగర్‌కు చెందిన కనకయ్య అగస్టు 4వ తేదీన ఒక్కసారిగా హై బీపీ పెరగడంతో మెదడులో రక్తం గడ్డ కట్టి కోమాలోకి వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. బంధువులు హైదారాబాద్‌కు తరలించిన పట్టకపోవడంతో హైదారాబాద్ నుంచి సిద్దిపేట లోహిత్ సాయి అసుపత్రికి తీసుకొచ్చినట్లు తెలిపారు. రోగిని పరిశీలించిన డాక్టర్ అమిరిశెట్టి భాస్కర్ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు. స్పెషజేషన్ డాక్టర్‌లతో అదేరోజు ఒకచిన్న బృందాన్ని ఏర్పాటు చేసుకుని రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం అత్యంత అరుదైన బ్రెయిన్ శాస్త్ర చికిత్స ఎమర్జెన్సీ డీ కంప్రెసీవ్ క్రేనియాటమి సర్జరీని 7 గంటల పాటు శ్రమించి రోగి మెదడులో ఉన్న రక్తం గడ్డను తొలిగించడంతో విజయవంతమయ్యారు. డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ రోగి అరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. ఇలాంటి అరుదైన శాస్త్ర చికిత్స చేయడం సిద్దిపేటలోను మొదటిసారి అన్నారు. అపరేషన్ విజయవంతం కావడంతో బాధిత కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. శాస్త్ర చికిత్సలో న్యూరో సర్జన్ డాక్టర్ మహిపాల్‌రాథోడ్, అనస్తీషియా దేవేందర్, అసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే లక్ష్యం

శామిర్‌పేట ఆగస్టు30,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా,సాంకేతిక విద్యాశాఖ రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన కెరీర్ ఎదుగుదల అవకాశాలను సృష్టించడానికి ఎప్పుడూ కృషి చేస్తుంది. ఇది గణనీయమైన పురోగతి సాధిస్తూనే ఉంది. ఇప్పుడు ఆన్‌లైన్ మెంటారింగ్ కోసం ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ మరియు ఎస్ఎఎఎస్ ఆధారిత ప్లాట్ ఫామ్ అయిన ఇంటర్‌సెల్‌తో కలిసి పని చేస్తోంది. ఉపాధి కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ (సిసిఈటిఎస్)తో ఇంటర్‌సెల్ ఎంవోయూ కుదుర్చుకుంది. విద్యార్థులు గుర్తింపు పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మెంటారింగ్ సిస్టమ్ అమలుకు అవసరమైన సహాయాన్ని, మద్దతును సిసిఈటిఎస్ అందిస్తుంది. ఇంటర్‌సెల్ వర్చువల్ మెంటార్ నెట్‌వర్క్ విద్యార్థులు, యువ వృత్తినిపుణులు ప్రపంచ వ్యాప్తంగా మెంటార్లతో కనెక్ట్ కావడానికి ఒక నిర్మాణాత్మక వేదికను అందిస్తుంది. నవీన్ మిట్టల్, మాట్లాడుతూ...విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కెరీర్ అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికింది. ఇంటర్‌సెల్‌తో ఈ భాగస్వామ్యం విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును నిర్మించాలన్న మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు.

## మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**హుస్నాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త :** మట్టి వినాయక విగ్రహలకు ప్రాధాన్యత ఇచ్చి పర్యావరణ కాలుష్య నివారణకు దోహదపడాలని హుస్నాబాద్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం ప్రజలకు మట్టి విగ్రహలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, బోజు రమా దేవి రవిందర్, పెరుక భాగ్యరెడ్డి, గోవింద రవి, గూళ్ళరాజు, బొల్లి కల్పన శ్రీనివాస్, జనగామ రత్నమాల రవిందర్, మిరియాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజ నవీన్, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, పట్టణ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ : ఎంపి

**గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రోడ్లకు మహర్దశ పలికిందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ముట్రాజ్‌పల్లి మీదుగా రాజీవ్‌రహదారి వరకు రూ.2.70 కోట్ల వ్యయంతో రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్లను అనుసంధానం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్‌కు రైల్వేలైన్ ఏర్పాటుతో పారిశ్రామికంగా పురోభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకి యొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు వంటేరు గోపాల్‌రెడ్డి, రజితగౌడ్, లక్ష్మీకిషన్‌రెడ్డి, శ్యామలమల్లేశ్, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అల్వాల బాలేశ్, గాలెంక నర్సింలు, శీలసారం ప్రవీణ్, సాయి భీమప్ప పాల్గొన్నారు.

## బైక్‌కు నిప్పుపెట్టిన గుర్తు తెలియని దుండగులు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

ఇంటిముందు నిలిపిన ద్విచక్ర వాహనం తెల్లారేసరికి బుగ్గిపాలైంది. గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టిన సంఘటన రామాయంపేట మండలం దామర్‌చెరువు గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు పిట్ల సుమలత తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతి రోజు మాదిరిగానే తన ఇంటిముందు ద్విచక్ర వాహనంతో పాటు సైకిల్ నిలిపి పడుకున్నట్లు తెలిపారు. అయితే అర్ధరాత్రి ఒక్కటిన్నర సమీపంలో తన ఇంటి ఆవరణలో మంటలు చెలరేగుతున్నాయని చుట్టుపక్కల వారు తనకు ఫోన్ చేయడంతో బయటకు రావడం జరిగిందని, అప్పటికే తమ ద్విచక్ర వాహనంతో పాటు సైకిల్ మంటల్లో కాలిపోతుందన్నారు. వెంటనే ఇరుగు పొరుగు వారి సహాయంతో మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి స్కూటీతో పాటు సైకిల్ కూడా పూర్తిగా కాలిపోయిందని బాధితురాలు రోధిస్తూ వాపోయింది. కావాలనే తెలిసినవారే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఇలా అర్ధరాత్రి ఇలాంటి ఘటన జరగడంతో గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకొని, ఈ సంఘటనకు కారణమైన వారిని వెంటనే పట్టుకొని చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావుతో పాటు గ్రామస్థులు కోరారు. కాగా ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఎబిఎస్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షునిగా నర్సింలు

**మర్కుక్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** అసైన్డ్ భూమి సమితి తెలంగాణ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మర్కుక్ గ్రామానికి చెందిన కర్రోళ్ళ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసైన్డ్ భూమి సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ళ నర్సింలుకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎబిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పడం సంతోషంగా ఉందని తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మంగళవారం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బొర్లెపు శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బొర్లెపు శ్రీనివాస్‌గుప్త తో పాటూర్య వైశ్య సంఘం సభ్యులు జూలూరి వెంకటేష్, రేఖ వెంకన్న, జ్ఞానేశ్వర్, కొత్త శ్రీనివాస్, కృష్ణ, రవి, బిక్షపతి, రమేష్, హరీష్, మల్లేష్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులు ప్రారంభం



**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో గూళ్ల నర్సింహా ఇంటి నుండి నారెడ్డి షేఖర్ రెడ్డి కొత్త ఇల్లు వరకు మిషన్ భగీరథ పైప్ లైన్ లేకపోవడంతో మంగళవారం కొత్త పైప్ లైన్ వేయుటకు సర్పంచ్, ఉప సర్పంచ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సరిత జంగయ్య, నాగయ్య, షేకర్ రెడ్డి, భూపతిరెడ్డి, కారోబార్ సంజీవ, జీపి ఎంప్లాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం



జగ్గంగూడలో బాదితురాలుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 30,ప్రభాతవార్త**

జగ్గంగూడ గ్రామానికి చెందిన కొమ్ము సత్యనారాయణ అనారోగ్యంతో ఉండి మృతిచెందటంతో బాధిత కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి తరపున ఆర్థిక సహాయంను జగ్గంగూడ గ్రామ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి అందజేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడకు చెందిన ఆ బాధిత కుటుంబానికి మంత్రి తరపున ఐదు వేల రూపాయలు గ్రామ సర్పంచు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్, గ్రామ నాయకులు వి.మురళీగౌడ్, అంజిరెడ్డి, దశరథ, వంశీ, రమేశ్, కృష్ణ, వెంకటయ్య, పోచయ్య, శ్రీనివాస్, కనకయ్య, వెంకటేశ పాల్గొన్నారు.

## పర్యావరణ గణపతులను పూజకు వినియోగించాలి



ఎదులాబాద్‌లో గోమయవినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న రామోజీ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం గోమయ, మట్టివినాయకులనే పూజకు వినియోగించాలని బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో మంగళవారం అటల్‌జీ–రామోజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమయ వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. బోడుప్పల్‌లోని శ్రీశంకర విద్యాభారతీ గోరక్ష సంరక్షణ చారిటబుల్ ట్రస్ట్ కుప్ప శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో గోవు పేడతో తయారు చేసిన గణనాధుని విగ్రహాలకు వివిధ రకాల రంగులను అద్ది చేసిన రెండు రకాల పర్యావరణ విగ్రహాలను పిల్లలకు 200, పెద్దలకు 300 చొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, నాయకులు యోగేశ్, రమేశ్, కె.అంజనేయులు, లింగం, శంకర్, ఏడుకొండలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు గోడకూల్చి నగదు చోరీ

**మొయినాబాద్ అగస్టు 30, ప్రభాతవార్త :**

పట్టపగలు సంతకని తిరిగి వచ్చేలోగ తాళం వేసిన ఇంటిలో చొరబడి బీరువా పగళగొట్టి అందులోని సుమారు, 6 లక్షల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు చోరిచేసిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొయినాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సుమారు 4 గంటల సమయానికి కంజర్ల సువర్ణ, భర్త సమూయేల్, ఎస్సిబస్తి, సోమవారం ఇంటికి తాళం వేసి సంతకని వెల్లారు, తిరిగి ఒక గంట తరువాత ఇంటికికి వచ్చి చూడగ టెంపరేర్‌గా కిటికివద్ద ఏర్పాటుచేసిన గోడను కూల్చి బీరువాలోని లాకర్‌ను వరగొట్టి అందులో ఉన్నటువంటి సుమారు, 6 లక్షల రూపాయలు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెల్లారని అన్నారు, ఇట్టి విషయం పై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు 38 సంవత్సరాల పాటు సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను సన్మానించిన జాతీయ యూనియన్ అధ్యక్షులు ఎం.కంభగిరి, ఉద్యోగులు (ప్రభాతవార్త–ఘట్‌కేసర్)

## వినాయకచవితికి మండపాలు ముస్తాబు

### -గణనాధుల ప్రతిష్టకు ఏర్పాట్లు..మార్కెట్ కిటకిట

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

వినాయకచవితి సందర్భంగా ఘట్‌కేసర్ మండలంలో గణనాధుల ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో యువజన, కుల, కాలనీ సంక్షేమ సంఘాలు, యువకుల ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతులతో రూపొందించిన మండపాలకు మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ మండపాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, చౌదరిగూడ, వెంకటాపూర్, జోడిమెట్ల, వెంకటాద్రిటౌన్‌షిప్, మక్తా తదితర గ్రామాల్లో పెద్ద సంఖ్యలో గణనాధులను నెలకొల్పేందుకు ప్రజాప్రతినిధులు, నిర్వహకులు తగిన సన్నాహాలు చేస్తున్నారు. ప్రతివాడ, బస్తీ, రోడ్డుపై గణేశ్ ప్రతిమలను తెచ్చి ప్రత్యేక పూజలు చేసేందుకు సిద్దమవుతున్నారు. ప్రజలు తమ ఇళ్లలో విఘ్నేశ్వరస్వామిని ఏర్పాటు చేసి తొలి పూజలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఘట్‌కేసర్‌లో వినాయకచవితి కొనుగోళ్లతో మార్కెట్ అంతా విపరీతమైన రద్దీ నెలకొంది. వినాయక విగ్రహాలతో పాటు పూలు, పండ్లు, పూజా ద్రవ్యాలు, వివిధ రకాల ఆకుపత్రి, కొబ్బరికాయలు, ప్రమిదలు, లడ్డూ, డెకరేషన్ సామాగ్రి విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పట్టణంలో రహదారి వెంట దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి.



ఘట్‌కేసర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం

## పాఠశాలను సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి



పాఠశాలను సందర్శిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎడవెల్లి గ్రామంలోని ప్రైమరీ హైస్కూల్‌ను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం అంజయ్య వంటశాల చాలా ఇబ్బందికరంగా ఉందని చైర్మన్‌కి వివరించారు.దీనికి సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడి త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,రైతు కమిటీ అధ్యక్షుడు గుద్దేటీ కృష్ణయ్య,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్,భీష్మ చారి,శ్రీను రంగారెడ్డి,శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అంకుశాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సుసర్వీస్‌లు యథావిధిగా నడపాలని అధికారులకు వినతి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని అంకుశాపూర్‌కు రద్దు చేసిన ఆర్టీసీ బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలని గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు. ఇటీవల కొంత కాలంగా ఆర్టీసీ సంస్థ ఎలాంటి కారణం లేకుండానే గ్రామాలకు నడిపే బస్సు సర్వీస్‌లు రద్దు చేస్తున్నారని గ్రామస్తులు, స్థానిక నాయకులు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి ఉప్పల్ ఆర్టీసీ డిపో వారు నిత్యం ఐదు ట్రిప్పులు బస్ సర్వీస్ నడిపేవారని ఇటీవల గత రెండు రోజులుగా బస్ సర్వీస్‌ను ఉన్న పళంగా రద్దు చేయడంతో ప్రధానంగా ఉద్యోగస్తులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామానికి ఉదయం సాయంత్రం వేళల్లో మొత్తం ఐదు ట్రిప్పులు గ్రామం నుండి నగరానికి బస్సు సర్వీస్‌లు నడిపేవారని ఇటీవల రెండు రోజులుగా బస్ సర్వీస్ రద్దుచేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కరోనా మహమ్మారి రాక ముందు ఆర్టీసీ బస్సులు నడిపేవారని రెండు సంవత్సరాలుగా బస్సులు నడుపలేదని గ్రామస్తుల కోరిక మేరకు ఇటీవలనే ప్రారంభించిన బస్ సర్వీస్‌లను తిరిగి రద్దు చేయడంలో అంతర్యమేమిటో ఆర్టీసీ అధికారులు తెలుపడం లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామానికి బస్ సర్వీస్‌లు నడుపకపోవడంతో ప్రధానంగా విద్యార్థులు, చిరు ఉద్యోగులు నగరానికి రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆర్టీసీ వారు బస్సు సర్వీసులు నడుపాలని గ్రామస్తులు కోరుతున్నారు. రద్దు చేసిన బస్సులు తిరిగి పునరుద్ధరించకపోతే గ్రామస్తులంతా ఆందోళన చేపడుతామని అధికారులను హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె కొనసాగిస్తాం



తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొన్న వీఆర్ఏలు

**కొడంగల్,అగస్టు 30ప్రభాతవార్త**

వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని సంఘం జిల్లా కోకన్వీనర్ తలారీ గోపాల్ అన్నారు.వీఆర్ఏల డిమాండ్‌ల సాధన కోసం స్దానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 37వ రోజుకు చేరుకుంది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వీఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే అర్హత గల వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించారు,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులు పంపిణీ



**నాగారం ఆగస్టు30,ప్రభాతవార్త :** త్రికరణశుద్ధితో మట్టి వినాయకులను పూజించాలని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 6వ.వార్డు శిల్పానగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో మంగళవారం స్థానిక కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...స్వయంగా ఇంటిలోనే మట్టి విగ్రహాలను తయారు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరావు,శ్రీకాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, నాగరాజు,రవి కుమార్ గౌడ్,గోపాల్,రాజు,కొండల్,కనకాచారి,శశిధర్ రెడ్డి, రాఘవేందర్ చారి,వెంకీ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన వద్దే పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆర్థిక సాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3వేల రూపాయలను ఎన్నెడ్ల రాజేందర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో బక్కి రాఘవేందర్ ,శ్రీరామ్,కృష్ణయ్య, హోటల్ నర్సింహారెడ్డి,వద్దే బాలరాజు,ఇటమోని కృష్ణయ్య,పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించాలి

**యాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జోవియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు భానురేఖ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జోవియల్ హైస్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకై మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు పండుగలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసినవి విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించి నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, మట్టితో తయారు చేసిన విగ్రహాలను చెరువులో, నదులలో నిమజ్జనం చేయడం వలన కలిగే ప్రయోజనాలను తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలకే ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులు చక్కగా మట్టి విగ్రహాలను తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసిన జోవియల్ స్కూల్ విద్యార్థులు

## ప్రజా సమస్యలను విస్మరించిన టిఆర్ఎస్‌కు రోజులు దగ్గర పడ్డాయి : ఎంపిపి

**-అంకుశాపూర్ టూ ఎన్ఎఫ్‌సీ నగర్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల రోడ్లు గుంతల మయంగా మారిన ప్రభుత్వంలోని పెద్దలకు ఏ మాత్రం పట్టింపు లేదని నిరసనగా ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు బీజేపీ కార్యకర్తలతో కలిసి మంగళవారం పాదయాత్ర చేశారు. అంకుశాపూర్ నుండి ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా గుంతల మయంగా మారింది. దీంతో ఈ రోడ్డుగుండా ప్రయాణించేవారు నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అంకుశాపూర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కొరకు 60 లక్షలు మంజూరు చేసి టెండర్లు పిలిచినా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు పేపర్‌కే పరిమితం కావడంతో పనులు చేపట్టిన నిధులు మంజూరు కావని గుత్తేదార్లు రోడ్డు నిర్మించేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినా వాగ్దానాలు తుంగలో తొక్కిందని రైతులకు రుణమాఫీ, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, అర్హులందరికీ దళిత బంధు ఇస్తామని చేసినా వాగ్దానాలను మరిచిపోయిందని అన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. దొర బయటకు వచ్చి సభలు పెట్టి సభలు పెట్టి కల్లబొల్లి మాటలు చెప్పితే నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రజా సమస్యలపై బీజేపీ ఆధర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. అంకుశాపూర్ గ్రామం నుండి ప్రారంభమైన పాదయాత్ర రోడ్డు నిర్మించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె. శోభారాణి, జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ కరుణాకర్, మర్పల్లిగూడ ఉప సర్పంచ్ ఎం. నరేశ్, వార్డు సభ్యులు సురేశ్, ఆంజనేయులు, ఘట్‌కేసర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు హనుమాన్, నాయకులు. కె. దామోదర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, మహీపాల్ రెడ్డి, ఎం. రాజు, పిట్టల రాజు, ఎం. గణేశ్, గ్యార అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ ఎన్ఎఫ్‌సీనగర్‌ల మధ్యన గల రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గుంతలు పడిన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

# శాంతి భద్రతలకు లోబడి గణేష్ ఉత్సవాలు

**-ఎసిపి కుశాల్కర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ కుశాల్కర్

**కొత్తూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా, శాంతియుతంగా వినాయక చవితి పండుగ వేడుకలు జరుపుకుని, శాంతిభద్రతలకు సహకరించాలని ఏసీపీ కుశాల్కర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా కొత్తూర్ పురపాలికలోని గణపతి గార్డెన్‌లో ఇన్స్పెక్టర్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతికమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఏసీపీ కుషల్కర్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినాయక చవితి పండుగలో భాగంగా మండలంలోని వాడవాడలో గణపతి మండపాలు ఏర్పాటు చేసుకుని 9రోజులు పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని, గణపతి మండపాల ఏర్పాటు చేసేటప్పుడు కాలనీలో ఉండే వారికి ఇబ్బందులు కలగకుండా వారు వెళ్లడానికి వాహనాలకు దారి వదిలి మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి గణపతి మండపం దగ్గర ముగ్గురు వ్యక్తులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించి పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. గణపతి విగ్రహాన్ని తెచ్చేటప్పుడు, విగ్రహ ప్రతిష్ఠ చేసేటప్పుడు విద్యుత్ వైర్లను గమనించి అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త వహించాలన్నారు. గణపతి మండపాలకు ఏర్పాటు చేసే విద్యుత్ కనెక్షన్ కొరకు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో డీడీ చెల్లించి స్థానిక లైన్‌మెన్ ద్వారా కనెక్షన్ తీసుకుని దానికి సరపడా ఒక ఎంసీబీ ఒక సాకెట్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్టేజీల పైకి ఒకేసమయంలో చాలా మంది ఎక్కకుండా సరైన జాగ్రత్తలు తీసుకుని స్టేజీలు కూలిపోకుండా గమనిస్తూ ఉండాలన్నారు. గణపతి ప్రతిష్ఠ రోజు, నవరాత్రుల పూజ, గణపతి నిమజ్జనం అయ్యేవరకు మండపాలల్లో పేకాట, మద్యపానం సేవించడం చేస్తే మాత్రం వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణపతి నిమజ్జనం రోజు డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. వ్యక్తుల నుంచి గాని సంస్థల నుంచి గాని గణేష్ చందాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడరాదని, గొడవలకు వెళ్లకుండా శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.

## స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి కొడతారు : టిఆర్ఎస్

**శంషాబాద్ ఆగస్టు30,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల అండదండలతో వరుసగా మూడుసార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను గ్రామస్థాయిలో కూడా గుర్తింపు లేని చోట మోటా నాయకులు విమర్శిస్తే సహించేది లేదని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ముచ్చింతల గ్రామం టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. పాలమాకుల సింగిల్ విండో డైరెక్టర్ రాఘవేందర్ పంచాయతీ సభ్యుడు సామెల్, ముచ్చింతల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వెంకటేష్ ,పార్టీ సీనియర్ నాయకులు భానూరి శివశంకర్,మల్లాపురం సురేందర్ రెడ్డి,కడల శేఖర్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....గ్రామానికి చెందిన నాలుగో వార్డు సభ్యుడు ప్రదీప్ తన స్థాయిని మరిచి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు.గ్రామంలోనే గుర్తింపు లేని వ్యక్తి హ్యాట్రిక్ ఎమ్మెల్యేను విమర్శించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.నాలుగున్నర లక్షలకు పైగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం నుండి ప్రజల ఆశీస్సులతో మూడు సార్లు విజయం సాధించడం ఆషామాషీ కాదని తెలిపారు. ముచ్చింతల గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపించడం సరికాదన్నారు.ఇటీవల పది లక్షలు రూపాయలు కేటాయించిన విషయం పంచాయతీ సభ్యుడికి తెలియదా అని ప్రశ్నించారు.గతంలో ఉన్న గ్రామానికి ప్రస్తుతం ఉన్న గ్రామానికి తేడా తెలియడం లేదా అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయించాలని అప్పుడు గ్రామస్తులు అందరూ హర్షిస్తారని తెలిపారు.ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యే కాకముందు గ్రామ పరిస్థితి ఏమిటి ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏమిటో గ్రామస్తులు అందరికి తెలుసని అన్నారు.అసత్య ప్రచారాలు చేస్తే ఈసారి ప్రజలు వార్డు మెంబర్‌గా కూడా ఓడిస్తారని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

## గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలి : సిఐ

**మొయినాబాద్ ఆగస్టు 30, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రుల వేడకల సందర్భంగా వినాయక ఉత్సవ కమీటీలు పోలీసులకు సహకరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని సిఐ లక్ష్మిరెడ్డి అన్నారు. మంగళవారం సిఐ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంజనీ దేవి గార్డేన్‌లో ఉత్సవకమీటీల నాయకులతో కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటుచేశారు, ఈ సందర్బంగా గణేష్ ఉత్సవ కమిటిల ఆర్గనైజర్‌లను వివిధ గ్రామాల, సర్పంచ్, ఎంపీటీసిలను, యూత్ ఆర్గనైజర్స్ మెంబర్స్‌ను పిలిపించి ఆర్గనైజింగ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారి ఉద్దేశించి సిఐ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ విగ్రహాలను మండపాలను ఏర్పాటు చేసేవారు కచ్చితంగా ఆన్‌లైన్ ద్వార పోలీసులకు తప్పనిసరిగా సమాచారం అందించాలని సూచించారు, గణేష్ మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమరాలు ఏర్పాటుచేసి, 24 గంటల పాటు ఏవరైన వ్యక్తులను అందుబాటులో ఉంచాల్సిందిగా పేర్కొన్నారు, ఊరేగింపు రోజు డిజేకు, పరిమిషన్ లేదన్నారు, ఊరేగింపు రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, పోలీసులకు సహకరించి, పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మిరెడ్డి, ఎస్సై ప్రణేయ్‌తేజ్ రెడ్డి, వినాయ ఉత్సవాల ఆర్గనైజర్స్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ లక్ష్మిరెడ్డి

# మీసేవలు లేక ప్రజల గోస

**-పరిష్కారం చూపని నాయకులు, అధికారులు**
**-కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సిసెల్ ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్**

**మొయినాబాద్ అగస్టు 30, ప్రభాతవార్త :** మీసేవలు లేక మొయినాబాద్ మండల ప్రజల గోస వర్ణనాతీతంగా ఉందని, ప్రజా సమస్యలకూ పరిష్కారం చూపడంలో ఎమ్మెల్యే, జెడ్పిటీసి, సంబంధిత అధికారులు, విఫలమయ్యారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సిసెల్ ఉపాధ్యక్షుడు శాబాద్ దర్శన్ అన్నారు. మొయినాబాద్ మండలంలో గత రెండు సంవత్సరాలుగా మీసేవ కేంద్రాలు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురౌతుంటే స్దానికంగా ఉన్న ఎమ్మెల్యే, జెడ్పిటీసి, ఎంపీపీ, సంబంధిత అధికారులు మాత్రం నేటికి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని, స్దానిక ప్రజా సమస్యలను ప్రజలచేత ఓట్లు వేయించుకోని నేడి ప్రజలకు తెడ్డు చూపుతున్నారని అన్నారు. వీరికి మండల ప్రజలు సంవత్సరాలుగా మీసేవలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పత్రికలల్లో సమస్య పై కథనాలు వచ్చిన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి 06,11, 2021 న వినతి పత్రం అందజేసి సంవత్సరాలు గడుస్తున్నా సమ్యస పరిష్కారం నేటికి నోచుకోలేదన్నారు, నేటికి పరిష్కారం చూపడం లేదంటే వారికి ప్రజా ప్రయోజనాల మీద ఎంత చిత్త శుద్ధి ఉందో ఆర్దమౌతుందన్నారు, మండలంలో గతంలో 3దు మీసేవలు ఉండగా ప్రజలకు ఏ ఇబ్బందిలేదని, తర్వాత హిమయత్‌నగర్, మొయినాబాద్ మండలంలోని మీసేవలు లేకుండా పోయింది, రెడ్డిపల్లిలో ఒకే ఒక మీసేవ ఉండడం ధరణి వ్యవస్థలోపంతో రైతులకు వచ్చిన సమస్యలను మీసేవకు అనుసందానం చేయడం ద్వారా ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. మండల కేంద్రానికి రెడ్డిపల్లి 8 కిలోమీటర్ల దూరం ఉండడం, రవాణ సౌకర్యం లేకపోవడం, రెడ్డిపల్లి మీసేవ కేంద్రం వారు రద్ది ఎక్కువగా ఉండంతో బాధితుల పై ఆగ్రహవ వ్యక్తం చేయడం, వేరే దారిలేక అవమానాలు పడుతూ తప్పని పరిస్థితిలో గంటల కోద్ది మీసేవ కేంద్రం ఎదుట పడిగాపులు కాస్తున్నారు. ఈ సమస్య స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడంలేదా అని, అన్నారు. మండల కేంద్రంలోని చాల మంది, చాలా సార్లు కలెక్టర్‌ను కలిసి గోడు వెల్లబోసుకున్నా నేటకి పరిష్కారం నోచుకోలేదని ఆరోపించారు, జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా కళ్లు తెరిచి సమస్యకు పరిష్కార మార్గం చూపకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున మీసేవ కేంద్రాల కోసం రోడ్డుపైకి వచ్చి ఉద్యమించాల్సి వస్తుందని అన్నారు, మీ సేవ కేంద్రాల కోసం రోడ్డెక్కే పరిస్థితి వస్తే ఇంత కన్న దరిద్రమైన అధికార వ్యవస్ద దేశంలో ఎక్కడ ఉండదని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాబాద్ దర్శన్, కాంగ్రెస్ నాయకులు

## ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్స్‌లను అందించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న తాండూర్ ఎమ్మెల్యే

**బషీరాబాద్,ఆగష్టు 30,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ ప్రోసీడింగ్‌లను స్మార్ట్ కార్డులను తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అందించారు. బషీరాబాద్ ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన నిర్వహించిన పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో పెన్షన్ సమస్య ఎక్కువగా తన దృష్టికి వచ్చిందన్నారు.ఈ విషయాన్ని కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో పెన్షన్ సమస్యను తీర్చినట్లు తెలిపారు.బషీరాబాద్ మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీలల్లో 1206 కొత్త ఆసరా పెన్షన్ కార్డులు వచ్చాయన్నారు.ఆయా గ్రామాల నుండి వచ్చిన అర్హులైన లాబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, సర్పంచ్ ప్రియాంక,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు రామునాయక్,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,ఎంపిటిసిలు రాజు,శ్రీధర్,శ్రీనివాస్,నీళ్ళపల్లి సర్పంచ్ సువర్ణ,కుప్పన్ కోట్ సర్పంచ్ పద్మ,జలాల్ పూర్ సర్పంచ్ వసంతమ్మ,మర్పలి సర్పంచ్ నీలమ్మ,దామర్చెడ్ సర్పంచ్ నర్సి రెడ్డి, వాల్యానాయక్ తండా సర్పంచ్ శివా నాయక్,కొత్లాపూర్ సర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ముకుంద రావుకు సన్మానం



ముకుంద రావును సన్మానిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :** రైల్వేశాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ముకుంద రావును మంగళవారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజమని పేర్కొన్నారు.ముకుంద రావును సన్మానించిన వారిలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస ముర్తి,ఉప సర్పంచ్ అజీజ్,పాక్స్ వైస్ చైర్మన్,కూన రవి,ఎంపిటిసి అంబాజీ,చెన్నారెడ్డి,నరేందర్ రెడ్డి,వై.వెంకట్ రెడ్డి,అశోక్ గుప్తా,సి.వెంకట్ రెడ్డి,ప్రసాద్ గౌడ్,పాల్గొన్నారు.

## ఘనంగా వరహస్వామి జయంతి



శ్రీవరహస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**కొడంగల్,అగష్టు 30ప్రభాతవార్త**

వరహస్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్దానిక శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల తిరుపతిలో జరిగే విధంగా స్దానిక శ్రీవారి ఆలయంలో ఉన్న శ్రీ వరహస్వామి వారికి తొలదర్శనం,మొదటి అర్చన మొదటి నివేదన చేయడం జరుగుతుంది.అందులో భాగంగా శ్రీ వరహస్వామి జయంతిని పురస్కరించుకొని ఉదయం వేళల్లో వరహస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. పాలు,పెరుగు, తేనే,నెయ్యి, పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అర్చకులు అభిషేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు.

## మండలంలో 950మందికి ఆసరా ఫింఛన్ల కార్డులు

**కీసర, ఆగస్టు 30, ప్రభాతవార్త**

కీసర మండలానికి 57సంవత్సరాలు నిండిన వారికి ఆసరా ఫింఛన్లు 950మందికి మంజూరు కావటంతో ఆసరా ఫింఛన్ల కార్డులను లబ్దిదారులకు మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం కీసర మండలంలో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి ఇందిరలక్ష్మినారాయణ, జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశ, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.



కీసర మండలంలో ఆసరా ఫింఛను లబ్దిదారులకు కార్డులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి ఇందిరలక్ష్మినారాయణ, తదితరులు

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Basheerbagh Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI A.MALLESHAM S/o. LATE SRI A.BALA NARSAIAH** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.27-77/19, on Plot No.24, admeasuring 150 Square Yards in Survey No.1045, situated at Block No.24, Cherial Village and Mandal, Siddipet District and bounded by: North : Om Namashivaya Temple Area. South : Plot No.25 of Aminakhathum. East : Plot No.31 of Velugula Narsaiah and. West: Road. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: **9395375845**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Dilsukh nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **SRI.NIRATI ANJILAIAH, S/o. NIRATI NARSAIAH,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the Piece and Parcel of Plot No.72, admeasuring 150 Sq.yards or equivalent to 125.41 Sq.Mtrs, in Survey Nos.218/A, 218/AA, 218/E, 218/EE, 218/U, Situated at Pargi Village, Pargi Mandal, Vikarabad District, Under Pargi Grampanchayath and Bounded as follows:- NORTH: 30 feet Road, SOUTH: Plot No.73, EAST: Plot No.87, WEST: 25 feet Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్‌వన్

### -రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

### పోచారం మున్సిపల్‌లో కొత్తగా మంజూరైన 305 మందికి పెన్షన్లు మంజూరు



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కొత్తగా మంజూరు అయిన పింఛన్ పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారందరికీ పింఛన్లు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కల్లు గీత కార్మికులు తదితర వర్గాలకు పెన్షన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కల్యాణ లక్ష్మి, రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోచారం మున్సిపాల్టికి ఇప్పటికే పదకొండు వందల మందికి పైగా పెన్షన్లు సరఫరా అవుతుండగా కొత్తగా మరో 305 పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఒక్క మున్సిపాల్టికే నెలకు 36 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మున్సిపల్ వార్డుకు ఒక్కరు చొప్పున 18 మందికి ఆసరా పెన్షన్ సర్టిఫికేట్లు అందజేశారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీశేఖర్, మమత, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సామల శ్రీలత, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి,అబ్బవతి నర్సింహ, నర్రీ కాశయ్య, బి. సత్తిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తల పుస్తకాలను పంపిణి చేస్తున్న కొమ్ము తిరుపతి

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:**
ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు హ్యూమన్ రైట్స్ క్లబ్ (హెచ్ఆర్‌సి) ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వం ముద్రించిన ఆయుష్ విభాగం, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాలను పంపిణి చేశారు. అమ్మాయిల వ్యక్తిగత ఆరోగ్య విషయాలతో పాటు పలు రకాల ఆరోగ్య జాగ్రత్తలపై పుస్తకంలో పొందుపరిచినట్లు పంపిణిదారులు తెలిపారు. పారా హెచ్ఆర్‌సి జిల్లా ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మరెడ్డి, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి హోమియోపతి డా. అర్చనరెడ్డి, చిగురు ఎన్‌జిఓ డైరెక్టర్ స్వప్న, డాక్టర్ వర్కాల శేఖర్, పిఈటి సుశీల పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్య విషయాలను వైద్యులు ఒక్కొక్కరిగా తెలుసుకుని పలు సూచనలు, సలహాలను అందజేశారు.

## మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తాం

-కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, తల్లోజు ఆచారి

**కడ్తాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ దేవాలయాన్ని మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులకు తల్లోజు ఆచారిలకు ఆలయ అర్చకులు, ఆలయ ట్రస్టీ చైర్మన్ శిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలతలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక అర్చన,అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం శాలువాలతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థప్రసాదాలు బహుకరించారు.కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి,అరుణ్, ఆర్.పి.భాస్కర్, ఆలయ అర్చకులు మాధారం యాదగిరి, చంద్రయ్య, కడ్తాల్ మండల ప్రజాప్రతినిదులు, బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రావణమాస భజన సమాప్తి

### - శోభాయమానంగా స్వామివారి పల్లకి సేవ



పల్లకి సేవలో భజనలు చేస్తున్న భక్తులు

**తాండూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
తాండూరు మున్సిపల్ పరిధిలోని పాతతాండూరు శ్రీ కోటేశ్వర దేవాలయంలో శ్రావణ మాస భజన సమాప్తి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఆలయంలో భజనమండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి అబిషేకం, నైవేద్యం, మహా మంగళ హారతి కార్యక్రమాలు చేపట్టారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. కార్యక్రమంలో భాగంగా మద్యాహ్నం స్వామి వారి పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. పురవీధులగుండా శోభాయమానంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహా ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి, భజన మండలి ప్రతినిధులు శెట్టి చంద్రకాంత్, వరాల శివకుమార్, చామకూరు విశ్వనాథ్, కటకం తిమ్మయ్య, పూడూరు సంతోష్‌కుమార్, జగదీశ్వర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు



పీర్జాదిగూడ 24వ డివిజన్‌లో మట్టి విగ్రహాలను పంపిణి చేస్తున్న కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి

**మేడిపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పీర్జాదిగూడ 24వ డివిజన్ కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో గత ఏడాది నుంచి మట్టి గణపతి విగ్రహాలను డివిజన్ ప్రజలకు పంపిణి చేస్తున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది 3వందల మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం డివిజన్ ప్రజలకు అందజేశారు. పీర్జాదిగూడ నగర 24వ డివిజన్ మారుతీనగర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి గణపతి విగ్రహాలను పంపిణి చేస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విఘ్నాలకు అధిపతి అయిన గణనాధుడిని పూజించి ప్రతీ ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. డివిజన్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది తీరుకు నిరసనగా సబ్‌స్టేషన్ ముందు ఆందోళన



విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న దృశ్యం

**యాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త**
విద్యుత్ సిబ్బంది తీరుకు నిరసనగా మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఎంపిపి కొప్పు సుకన్య భాష ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అధిక బిల్లులతో వినియోగదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. మండల కేంద్రానికి చెందిన ఒక వినియోగదారుడు విద్యుత్ సిబ్బంది పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక బిల్లు మిషన్ లాక్కొని ఆగ్రహం వ్యక్తం చేశాడని, విద్యుత్ బిల్లులు చెల్లించిన ఇంటికి విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వకపోగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై భాదితుడు ఎంపిపికి తన భాదను విన్నవించడంతో స్పందించిన ఎంపిపి విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎఈ సందీప్ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ వెంచర్లపై ఉన్న ప్రేమ సామాన్య వినియోగదారులపై లేదన్నారు. రైతులను కూడా వదలడం లేదని, విద్యుత్ అధికారులను చూస్తేనే సామాన్య ప్రజలు హడలెత్తిపోతున్నారని ఆరోపించారు. యాచారం ఉపసర్పంచ్ భర్త జంగయ్యగౌడ్‌కు కూడా విద్యుత్ భాదలు తప్పలేదని పేర్కొన్నారు. విద్యుత్ నిబంధనల ప్రకారం విద్యుత్‌శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తూ విద్యుత్ బిల్లులు అందజేస్తూ స్పందన లేకుంటే కనెక్షన్‌లు తొలగించాలని సూచన చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా విద్యుత్ సిబ్బంది నడుచుకోవడం తగదన్నారు. విద్యుత్ సిబ్బంది తీరుపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని, పద్దతి మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని, ఉన్నతాధికారులకు ఫిర్యాధు చేస్తామని ఆమె హెచ్చరించారు. సిఐ లింగయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ఎంపిపి, వినియోగదారులకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్,గ్రామస్తులు జంగయ్యగౌడ్, నడికుడి కృష్ణ, తక్కలపల్లి ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం, శ్రీనాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి,జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలు పొందిన విద్యార్థులకు ప్రతిభా అవార్డు దాత మాధవి సహకారంతో విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి కృష్ణ, పీఆర్టీయూ నాయకులు నర్సింలు, యాదయ్య, బందయ్య, రాములు, డేవిడ్, ఆశరాణి, పుష్పలత, జయశ్రీ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



సమావేశంలో మాట్లాడుతున్న మర్పల్లి ఎస్ఐ రాజేంద్రప్రసాద్

**మర్పల్లి ఆగస్ట్ 30 ప్రభాతవార్త :**
బాల్య వివాహాలు చేసే చట్టరీత్యా చర్యలు తప్పవని 18 సంవత్సరాలునిండిన తరువాత వివాహం జరిపించాలని మర్పల్లి ఎస్.ఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మంగళవారం నాడు నాడు పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు.బడి ఈడు పిల్లలను తప్పకుండా మంచి చదువు చెప్పించాలని ఆడపిల్లలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగు అని అన్నారు.వికారాబాద్ జిల్లా బీసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్జారాం మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగం మనకు కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరుతెలుసుకోవాలని అన్నారు.మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాలల్లో పౌర హక్కులపై అవగహన కల్పించడం జరుగుతుందని హక్కులతో పాటు భాధ్యతులు కూడా గురుంచుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

### కరెంట్ తీగలు తెగడంతో మరమ్మతులు

**మర్పల్లి ఆగస్ట్ 30 ప్రభాతవార్త :** మర్పల్లి నుండి పట్లూర్ వేళ్లె దారిలో నాగిరెడ్డిపల్లి చౌరస్తా లో గల కరెంట్ తీగలు తేగి ఉండడం గమనించిన మర్పల్లి పోలీస్ హెడ్ కనిస్టేబుల్ నారాయణ మరియు కనిస్టేబుల్‌జగదిష్ సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి అక్కడి ఏరియాలో విద్యుత్ నిలుపుదల చేయించి మండల విద్యుత్ అధికారులు మరమ్మతులు చెయడం జరిగింది.

# శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించిన అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్

### -నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన వైనం



శామీర్‌పేట పెద్ద చెరువును నిమజ్జన ఏర్పాట్ల కోసం సందర్శించి పరిశీలించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్,పాల్గొన్న ఎంపిపి,చైర్మన్, అధికారులు, తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**
శామీర్‌పేట పెద్ద చెరువును మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. వినాయకుల ఉత్సవాలను పురస్కరించుకుని నిమజ్జనం కోసం ముందస్తుగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో చెరువు ఒడ్డు రాజీవ్‌రహదారి పక్కన చెరువు ప్రాంగణంలో వేదికను నిమజ్జనం ఏర్పాట్లు చేయటాన్ని ఆయన పరిశీలించారు. నిమజ్జనంకు సంబంధించి అన్ని శాఖల అధికారులు, పోలీసులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. చెరువులో నీరు నిండ ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పకడ్బంధీగ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ సురేందర్, శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, కమిషనర్ జైతురామ్‌నాయక్, పలువురు కౌన్సిలర్లు, ఇరిగేషన్ డిఇ సురేశ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు పాల్గొన్నారు.

**వినాయకుల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : సిఐ సుధీర్‌కుమార్**
శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో, పలువురు నాయకులతో, యువకులతో వినాయక ఉత్సవాలు, నిమజ్జనంకు సంబంధించి ప్రశాంతవాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని శామీర్‌పేట పోలీస్‌ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ కోరారు. మంగళవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు,వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి వినాయక ఉత్సవాలు,నిమజ్జన విషయంపై నిర్వాహణకు అవగాహన కల్పించారు. గ్రామాల వారీగ పరిస్థితిని వివరించారు. వినాయకుల ఉత్సవాలు, నిమజ్జన విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం



నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎంపీ కొండా

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన మర్పల్లి విష్ణుకు బీజేవైఎం కార్యవర్గ సభ్యునిగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక సభ్యులున్న పార్టీగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ విధివిధానాలపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, ప్రస్తుతం పార్టీని ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక కార్యకర్తపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసే విధంగా చూడాలన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు మహేష్, రాము తదితరులు ఉన్నారు.

### పెరిగిన నార్ముల్ మదర్ డెయిరీ పాల ధరలు

**యాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండలంలోని మాల్ నార్ముల్ మదర్ డెయిరీలో ఆవు, గేదె పాల ధరలు పెరిగినట్లు చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి తెలిపారు. నల్లగొండ – రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక యూనియన్ లిమిటెడ్‌లో పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రైతులను ఆదుకునే విషయంలో యూనియన్ ఎప్పటికప్పుడు రేట్లు పెంచే విషయంలో ముందంజలో ఉందని ఆయన తెలిపారు. మంగళవారం నిర్వహించిన 165వ బోర్డు సమావేశంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని తెలిపారు. గేదె పాలు 6 శాతం ఫ్యాట్‌కు రూ. 3.96లు, 10 శాతం ఫ్యాట్‌కు రూ. 6.60లు, అదే విధంగా ఆవు పాలు 3 శాతం ఫ్యాట్‌కు రూ. 5, 4.5 శాతం ఫ్యాట్‌కు రూ. 5.59లు పెంచినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు కూడా నాణ్యమైన పాలు ఉత్పత్తి చేసి ప్రైవేట్ డెయిరీల ప్రలోభాలకు గురి కాకుండా మదర్ డెయిరీ సంస్థని కాపాడుకుంటూ సంస్థను రక్షించుకోవాలన్నారు.

## మట్టి వినాయకులనే పూజించాలి : ప్రవీణ్

### మట్టి వినాయకులను పంపిణీ చేసిన వీరశైవ సంఘం సభ్యులు

**షాద్‌నగర్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :**
మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణానికి హాని కల్గించకుండా ప్రతి ఒక్కరు పర్యావరణ రక్షణకై సిద్ధంగా కావాలని షాద్‌నగర్ వీరశైవ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం షాద్‌నగర్ వీరశైవ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వీరశైవ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు విశ్వంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొబ్బిలి ప్రవీణ్ మాట్లాడుతూ... పర్యావరణానికి హాని కల్గించకుండా రసాయన వినాయకులను పూజించకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని ఆయన కోరారు. రసాయనాలతో తయారు చేసే వినాయక విగ్రహాలతో చాలా ప్రమాదమని అందుకే వీరశైవ సంఘం ఆధ్వర్యంలో ఈ మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం మాట్లాడుతూ... ప్రమాదకరమైన పెయింటింగ్‌లతో తయారు చేసే వినాయక విగ్రహాలతో పర్యావరణం పూర్తి కలుషితమవుతుందని, తద్వార ప్రజలు నానా ఇబ్బందులు పడుతారని, ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం ప్రధాన కార్యదర్శి పట్వారి శ్రవణ్, మహిళా సమాజం అధ్యక్షుడు తేరుపల్లి నాగప్రసూనాంభికాదేవి, అగ్గనూరు విశాల, కోశాధికారి సుంకు మల్లికార్జున, రెడ్డి రమేష్, లక్కాకుల కిరణ్, మిర్యాణం ప్రదీప్, అభి, సమాజం పెద్దలు కొట్టె బసిలింగప్ప తదిరతరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న వీరశైవ సంఘం సభ్యులు

## కల్తీ ఇంజన్ ఆయిల్ తయారీ దారుడిని పట్టుకున్న పోలీసులు..



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీను.. పోలీసులు స్వాధీనం చేసుకున్న కల్తీ ఇంజన్ ఆయిల్

**వికారాబాద్, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
కల్తీ ఇంజిన్ ఆయిల్ తయారు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ టి.శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. క్యాస్ట్రాల్ అయిల్ ను కల్తీ చేసి వికారాబాద్‌లో విక్రయిస్తున్నారని కంపెనీకి చెందిన అధికారికి స్థానిక పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొంతమంది పై నిఘా ఉంచి తీవ్ర దర్యాప్తు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పట్టణానికి చెందిన ఫిరోజ్ అనే వ్యక్తి కల్తీ ఇంజన్ తయారు చేసి క్యాస్ట్రాల్ స్టిక్కర్లు అతికించి పట్టణంలోని పలువురుకి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే ఫిరోజ్ గుట్టుగా నడుపుతున్న దుకాణంపై టాస్క్‌ఫోర్సు పోలీసులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది కలిసి దాడులు చేయగా....కల్తీ ఇంజన్ ఆయిల్ తయారు చేస్తున్నట్లు అగుపించింది.క్యాస్ట్రాల్ ఇంజన్ ఆయిల్ స్టిక్కర్లు, ఆయిల్ డబ్బాలు కనిపించాయి.ఇంజన్ ఆయిల్ విలువ దాదాపు రూ.5లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కల్తీ ఇంజన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని,నిందితుడు ఫిరోజ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ టి.శ్రీను తెలిపారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో వినాయకచవితి సందర్భంగా కెవీ విద్యార్థులకు లైన్స్‌క్లబ్ హైదరాబాద్ సంజీవిని ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న రీజన్ జోన్ ఛైర్‌పర్సన్ విబి వెంకటనారాయణ (ప్రభాతవార్త–ఘట్‌కేసర్)

### మహాత్మా జ్యోతిబా పాఠశాలలో ప్రవేశాలకు అవకాశం...

**కొడంగల్ రూరల్, ఆగస్టు,30 (ప్రభాతవార్త):** జిల్లాలోని అత్యంత వెనకబడిన తరగతులు ఎం.బీ.సీ (సంచార జాతులు) కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 5, 6, 7, 8 తరగతుల్లో ప్రవేశం పొందేందుకు అవకాశం ఉందని స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు యం.శంకర్‌బాబు, స్నేహలత మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు వచ్చే నెల 2వ తేదిలోపు మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల్లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9154902280, 9948353998 సెల్ నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## 31వ రోజుకు చేరిన చందన్‌వెల్లి భూనిర్వాసితుల దీక్ష

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
గత 31రోజుల నుండి చందన్‌వెల్లి భూనిర్వాసితులు దీక్ష చేస్తుంటే ఏ ఒక్క ప్రజాప్రతినిధిగాని, అధికారి గాని వచ్చి మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని చందన్‌వెల్లి భూనిర్వాసితులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హైతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న రిలే నిరాహారదీక్ష 31వ రోజుకు చేరింది. ఈదీక్షకు బీజేపీ పూర్తి మద్దతు తెలిపింది. ఈసందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.... రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం చందన్‌వెల్లి రైతులను మోసం చేసిందన్నారు. భూపరిహారం ఇవ్వకుండా కొందరు నాయకులు, అధికారులు ఫలహారంగా అయ్యాయన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బిక్షపతి, ప్రశాంత్‌రెడ్డి, నర్సింలు, అనంతం, రైతులు ఆంజనేయులు, అంతయ్య, రాములు, గిరి, రాంచెంద్రయ్య, హన్మంత్, కిషన్, యాదయ్య, దయాకర్, బుగ్గమ్మ, జంగయ్య. నర్సింలు, రాగ్యనాయక్, అంజయ్య తదితరులు ఉన్నారు.



దీక్షలో కుర్చుని నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు